రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

రైతుల ముంగిటకే భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహశీల్దార్ కె.శరణ్య అన్నారు. కొమరాడలో సర్పంచి వలవల సత్యవేణి అధ్యక్షతన గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పలువురు రైతులు భూ సమస్యలపై ఆర్జీలు సమర్పించారు ముందుగా సదస్సు ఉద్దేశాన్ని వివరిస్తూ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో ఆర్ ఐ ఇబ్రహీం, పంచాయతీ కార్యదర్శి కె.మురళి, విఆర్ఒ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

కొమరాడలో రెవెన్యూసదస్సుపై అవగాహనా ర్యాలీ

క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

కోనసీమ క్రీడోత్సవం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పేరిట మండల, జిల్లా స్థాయి క్రీడా పోటీలను విజయ వంతం చేయాలని జిల్లా విద్యా, క్రీడా ప్రాధికార అభివృద్ధి సంస్థ అధికారులను కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టరేట్ నుంచి క్రీడా ప్రాధికార సంస్థ, విద్యాశాఖ అధికారులతో సమా వేశం నిర్వహించి మండల జిల్లా స్థాయిల్లో క్రీడా పోటీల నిర్వహణ ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7, 8 ,9 తేదీల్లో మండల స్థాయి క్రీడా పోటీలను ప్రయిమరీ స్థాయిలో అథ్లెటిక్స్ ఈవెంట్స్‌తో నిర్వహించి విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతి ప్రదానోత్సవం నిర్వహించాలన్నారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థాయిలో అథ్లెటిక్స్‌తో పాటుగా కోకో, కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, బాస్కెట్బాల్, వెయిట్ లిఫ్టింగ్, బాలికల కొరకు బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తారన్నారు. ఈనెల 7, 8, 9 తేదీల్లో హై స్కూల్ స్థాయిలో నిర్వహించనున్న క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలు ఈనెల 22, 23 తేదీల్లో స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియంలో నిర్వహించే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందిన విజేతలకు మెడల్, సర్టిఫికెట్స్ బహూకరిస్తారన్నారు. జిల్లా స్థాయి పోటీలు అనంతరం వివిధ శాఖల ఉద్యోగులతో క్రీడాపోటీలను నిర్వహించే యోచన చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పెండింగ్ లో ఉన్న ఐదు ఆట స్థలాల పనులు యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ రాజకుమార్ ను ఆదేశించారు. మండల స్థాయిలో క్రీడా పోటీలకు మండల విద్యాశాఖ అధికారి, ఎంపిడిఒ, వ్యాయామ ఉపాధ్యాయులతో ఆర్గనైజింగ్ కమిటీగా నియమిస్తామన్నారు. మండల నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ఈవెంట్ నిర్వహణలో కీలక భూమిక పోషించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి 22 ఆట స్థలాల వద్ద ప్రాథమిక వైద్య శిబిరాలను నిర్వహించాలన్నారు. క్రీడా ప్రాధికార సంస్థ క్రీడామైదానాలను సిద్ధం చేయడంతో పాటు క్రీడా ఎక్విప్మెంట్ కొరకు ప్రతి పాఠశాల సిద్ధం చేయాలన్నారు. జిల్లా విద్యా శాఖాధికారి పాఠశాలల యాజమాన్యాల సహకారంతో క్రీడాకారులకు భోజన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. జిల్లా క్రీడా ప్రాధికార అభివృద్ధి సంస్థ అధికారి కలెక్టరేట్ పరిపాలనాధికారి సమన్వయంతో క్రీడాకారులకు టెంట్లు, కుర్చీలు, తాగునీరు బ్యాక్ డ్రాప్ బ్యానర్ వేదిక ఏర్పాట్లు, క్రీడాకారులకు గుర్తింపు కార్డులు జారీ వంటి కనీస వసతులు కల్పించాలన్నారు. వివిధ పాఠశాలల్లోని పబ్లిక్ అడ్రస్ సిస్టం క్రీడా ప్రాంగణాల వద్ద ఏర్పాటు చేసుకోవాలన్నారు. మొత్తం ప్రక్రియను జెసి టి.నిషాంతి పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో డిఇఒ షేక్ సలీం బాషా, జిల్లా క్రీడా ప్రాధికార అభివృద్ధి సంస్థ ముఖ్య శిక్షకులు పిఎస్.సురేష్ కుమార్, కలెక్టరేట్ ఎఒ ఎ.కాశీ విశ్వేశ్వరరావు, స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు గణేష్, రవి, రమణ రావు, మూర్తి పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

పింఛన్ల తనిఖీపై వీడియో కాన్ఫరెన్స్

గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణ బాబు పేదరిక నిర్మూలన సంస్థ సిఇఒ జి.వీర పాండ్యన్ లు అమరావతి నుంచి 26 జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్టీఆర్ భరోసా వికలాంగ పింఛన్ల తనిఖీ ప్రక్రియ విధివిధానాలపై దిశా నిర్దేశం చేశారు ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా వికలాంగ పింఛన్ల తనిఖీ ప్రక్రియ మార్గదర్శకాలు ప్రకారం నూటికి నూరు శాతం కచ్చితత్వంతో నిర్వహించాలని అధికారుల ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లలో అనర్హులు పింఛన్ పొందకుండా అర్హులకు మాత్రమే చేరేలా తనిఖీ ప్రక్రియను చేపట్టిందన్నారు. ఆ దిశగా ముందుగా డోర్ టు డోర్ తనిఖీ రెండో దశలో ఆసుపత్రులు తనిఖీ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. వికలాంగత ఆరోగ్యంపై రీ అసెస్మెంట్ ఆఫ్ హెల్త్ తనిఖీ పారదర్శకంగా జవాబు దారితనంతో నిర్వహించాలన్నారు. జిల్లాస్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ మార్గదర్శకాలకు డిఆర్డిఎ పీడీ కన్వీనర్‌గా నియమించాలన్నారు. చెవిటి, మూగ, మానసిక, కంటిచూపు వికలాంగత్వాలను పనికి బృందాలు ద్వారా వెరిఫికేషన్ యాప్ లోనూ భౌతికంగా రూపొందించిన ప్రశ్నావళిలోను నింపుతూ అప్లోడ్ చేసి సదరన్ పోర్టల్లో తనిఖీ నిర్వహించాలన్నారు. నింపిన ప్రశ్నావళిని సంబంధిత పిహెచ్ ద్వారా డిఎంహెచ్ఒకు ఏరోజుకారోజున సమర్పించాలన్నారు. బృందంలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్ వెరిఫికేషన్ యాప్ లో వివరాలు కచ్చితత్వంతో నింపాలని ఆదేశించారు. వారం రోజులు మూడు రోజులు తనిఖీ ప్రక్రియ నిర్వహించే దిశగా ప్రణాళికలు రచించాలన్నారు. తనిఖీ బృందంలో ఎముకలు, అతిథర వైద్య నిపుణులు ఉంటారన్నారు.జిల్లావ్యాప్తంగా సుమారు 500 మంది వికలాంగులకు మార్గదర్శకాల ప్రకారం తనిఖీ నిర్వహించాల్సి ఉందని కోనసీమ జిల్లాలో ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక్కొక్క వైద్య బందాన్ని కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇతర వైద్య నిపుణుల సహకారంతో బందాలను నియమించాలని సూచించారు. ముందస్తుగా పింఛన్ల తనిఖీకి సంబంధించి షెడ్యూలు రూట్ మ్యాప్ తో సహ రూపొందించాలన్నారు. ఏ ఏ గ్రామాలను సందర్శిస్తారో ఒకరోజు ముందుగా సమాచారం అందించాలన్నారు. ప్రభుత్వం విడుదల చేసే మార్గ దర్శకాలను తప్పనిసరిగా ఆచరిస్తూ తనిఖీ ప్రక్రియ ను నూటికి నూరు శాతం విజయవంతం చేయాలని ఆదేశించారు. తనిఖీ అనంతరం జిల్లా కలెక్టర్ స్థాయిలో యాదృచ్చికంగా 10 శాతం వికలాంగ పింఛన్ల తనిఖీ చేస్తారన్నారు. తనిఖీలలో ఏమైనా లోపాలు ఉన్నట్లయితే సంబంధిత టీం పై చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పీడీ డాక్టర్ వి.శివశంకర ప్రసాద్, డిఎంహెచ్ఒ డాక్టర్ ఎం. దుర్గారావు దొర, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సి టెస్ట్ పేపర్లను ఉచితంగా పంపిణీ చేస్తున్న సూర్య వర్మ

యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ అందజేత

ఆర్థిక సాయం అందించిన సూర్యవర్మకు అభినందన

ప్రజాశక్తి - ఐ.పోలవరం

మురమళ్ల గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద యుటిఎఫ్ ప్రచురించిన పదవ తరగతి టెస్టు పేపర్స్ మండలంలో ఉన్న 11ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 659 మంది విద్యార్థులకు గురువారం పంపిణీ చేశారు. ఎంఇఒ లు ఎన్.కొండారెడ్డి, కె.తిరుమలరావు సమక్షంలో రూ.53వేలు విలువ చేసే పుస్తకాలను నడింపల్లి సూర్యవర్మ సహకారంతో ఉచితంగా పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ యు.టి.ఎఫ్ వారు విఖ్యాతులైన ఉపాధ్యాయులచే తయారు చేసిన ఈ టెస్టు పేపర్లు విద్యార్థులకు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రోత్సహించి, సాయాన్ని అందించిన సూర్యవర్మను యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రేవు అప్పల స్వామి, జిల్లా కార్యదర్శి దుర్గా ప్రసాద్, కోశాధికారి సిహెచ్.కేశవరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో వాకపల్లి శాస్త్రి, పెన్నాడ శ్రీనివాస్, అధ్యక్షులు అప్పాడి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పడమటి ఏడుకొండలు, జి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

వీరవల్లిపాలెం సచివాలయంలో రికార్డుల తనిఖీ

ప్రజాశక్తి - అయినవిల్లి

వీరవల్లిపాలెం గ్రామ పంచాయతీ సచివాలయంలో రికార్డులను గురువారం ఎంపిడిఒ జి.భీమారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అందరూ కూడా మిస్సింగ్ సిటిజన్ సర్వే పూర్తి చేయాలని అన్నారు. సొసైటీ ఓటర్ సర్వే పూర్తి చేయాలన్నారు. అందరూ కూడా గ్రామ పంచాయతీ కార్యాలయం వదిలి బయటకు వెళ్లినప్పుడు మూమెంట్ రిజిస్టర్ లో రాయాలన్నారు. ఏ విషయంపై ఫీల్డ్ లోనికి వెళ్లినది, ఫీల్డ్ నుండి కార్యాలయంకు వచ్చిన సమయం నమోదు చేయాలన్నారు. వీరవల్లిపాలెం గ్రామపంచాయతీకి వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని సర్పంచ్ సలాది బుచ్చిరాజు ఎంపిడిఒ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే పై అధికారుల దష్టిలో పెట్టి భర్తీ చేసే ఏర్పాట్లు చేయాలని కోరారు. ఆయన వెంట సీనియర్ అసిస్టెంట్ గౌరీ శంకర్, పంచాయతీ కార్యదర్శి, కె.బులి వీరన్న, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

సచివాలయం సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపిడిఒ జి.భీమారావు

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి : ఎస్ఐ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఆటో డ్రైవర్లు నిబంధనలు కచ్చితంగా పాటించి ప్రమాదాలు నివారించాలని ఎస్ఐ సిహెచ్. రాజేష్ సూచించారు. గురువారం మండలంలోని ఆటో డ్రైవర్లకు రోడ్డు నిబంధనలపై పాటించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు..విధిగా యూనిఫాం ధరించాలని పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలని అన్నారు. ఆటోలలో లౌడ్ స్పీకర్ లు సౌండ్ ఉపయోగించవద్దని, డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ లు మాట్లాడవద్దన్నారు. ప్రయాణికులను క్షేమంగా తీసుకువెళ్లి డ్రైవర్లు క్షేమంగా ఇంటికి చేరుకోవాలని ఆయన సూచించారు. నిబంధనలు సక్రమంగా పాటించక పోతే చర్యలు తప్పవన్నారు. రికార్డులు సక్రమంగా ఉండాలని ఎస్ఐ రాజేష్ సూచించారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రాజేష్

సామాన్యులకు అండగా ప్రజాశక్తి

పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ

ప్రజాశక్తి - పి.గన్నవరం

ప్రజా సమస్యలను వెలికి తీస్తూ సామా న్యులకు అండగా 'ప్రజాశక్తి' దినపత్రిక నిలు స్తుందని పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయంలో 2025 ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాశక్తి క్యాలెండర్‌లో వేస్తున్న సీనరీలు, డిజైన్లు హృదయాలను ఆకట్టుకునేలా చక్కగా ఉంటాయని ప్రశంసించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ విలువలతో కూడిన వార్తలతో సమాజానికి దిశా నిర్దేశం చేస్తుంద న్నారు. విలువలకు అద్దం పడుతూ, నిత్యం ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతూ పార్టీలకతీతంగా ప్రజల పక్షాన నిలుస్తుందన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో డొక్కా నాగబాబు, ఆరుమిల్లి లాల్‌బాబు, వాసంశెట్టి కుమార్, కుంపట్ల నాయుడు, ఆదిమూలం సూరయ్య కాపు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధుల నిర్మూలన

ప్రజాశక్తి - ఆలమూరు

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులను నిర్మూలించవచ్చునని పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ సువర్చల, డాక్టర్ మల్లిఖార్జునరావు, డాక్టర్ భవాని శంకర్, డాక్టర్ సాయి కిషోర్ అన్నారు. చొప్పెల్ల, పెదపల్ల పీహెచ్సీల పరిధిలో వివిధ చోట్ల 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమాన్ని వైద్య సిబ్బందితో కలిసి వారు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోదుకురులో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ సువర్చల పాల్గొని మాట్లాడుతూ మన జీవిత గమనంలో చేసే కొన్ని అశ్రద్ధ పనుల వల్ల పలువురు రోగాల బారిన పడుతూ ఉంటారన్నారు. వాటిని దృష్టిలో ఉంచుకుని అనునిత్యం తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలన్నారు. ప్రస్తుతం మంచు, చలి వంటివి అధికంగా ఉన్నాయన్నారు. ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి సాయి ప్రసాద్, ఎంపిహెచ్ఒ కె.జ్యోతి కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ సూర్యనారాయణ, హెచ్‌విఎఆర్‌బి మణి, హెచ్ఎస్ శివప్రసాద్, ఎఎన్ఎంలు నాగూర్ బీబీ, వరలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్స్ ఎం.జాస్మిన్, వై.వెంకటేశ్వరరావు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి డాక్టర్ సువర్చల

మోడరన్ విద్యాసంస్థల కృషికి సిఎం అభినందన

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోని మోడరన్ విద్యాసంస్థలు చేస్తున్న కషిని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. మోడరన్ విద్యాసంస్థలు రూపొందించిన 2025 వార్షిక మ్యాగజైన్ ప్రతిని సిఎం కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఈ నెల 1న సంస్థ అకాడమిక్ డైరెక్టర్లు ఎ.కృష్ణ, ఎ.రమాదేవి, మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జివి.రావు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం విలేకరులతో జివి.రావు మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా సిఎం చంద్రబాబును మోడరన్ విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్లు కష్ణ, రమాదేవి మర్యాదపూర్వకంగా కలిశారని తెలిపారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబుకి తాము రూపొందించిన మ్యాగజైన్ అందజేసినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు మోడరన్ మ్యాగజైన్ని ఆసక్తిగా పరిశీలించి స్టూడెంట్స్ సృజనాత్మకతను మెచ్చుకోవడం సంతోషాన్నిచ్చిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్న మోడరన్ విద్యా సంస్థల కషిని, ఉచిత సీట్లు, అందజేస్తున్న స్కాలర్‌షిప్‌లను సిఎం అభినంధించినట్లు రమాదేవి పేర్కొన్నారు. ఇదే విధానాన్ని కొనసాగిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు మరిన్ని సేవలందించాలని అభిలషించారని లయన్ జివి.రావు తెలియజేశారు.



మోడ్రన్ మ్యాగజైన్ ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు, అకాడమిక్ డైరెక్టర్లు

అధికారులకు పలువురి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉద్యోగుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఉపాధ్యక్షులు మాధవరపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆర్‌డిఒ దేవరకొండ అఖిల ,ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ అయ్యప్ప నాయుడుని, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ ని కలిసి పుష్పగుచ్ఛలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ 2025లో రామచంద్రపురం డివిజన్ ను రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా అధికారులు కృషికి చేయాలన్నారు. ఉద్యోగులంతా సహకరించి అభివృద్ధి పథంలో నిలుపుదామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నాన్ గెజిటెడ్, గెజిటెడ్ సంఘం అధ్యక్షులు చిక్కాల సూర్యారావు, కార్యదర్శ కె.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కాశీ విశ్వేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రసాద్, నాలుగో తరగతి ఉద్యోగ సంఘ కార్యదర్శి లోకేష్ కార్యవర్గ సభ్యులు, రిటైర్డ్ డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్స్ గొల్లపల్లి కృష్ణ, కష్ణారావు, ఆరోగ్యశ్రీ సిబ్బంది, ఫైలేరియా సిబ్బంది, పిహెచ్‌సి కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది ఉద్యోగ మిత్రలు పాల్గొన్నారు.

ఆర్‌డిఒ అఖిలను నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

వృద్ధులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రమైన ఆలమూరులో వృద్ధులకు నూతన సంవత్సర, సంక్రాంతి వేడుకలలో భాగంగా నూతన వస్త్రాలను న్యాయవాది, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి కప్పల సునీల్ కుమార్, తన కుమార్తెతో కలసి గురువారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు తోచిన రీతిన సాయం చేసినప్పుడు వారిలో కలిగిన ఆనందాన్ని చూసినప్పుడు నిజమైన సంతృప్తి కలుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఎంత సంపాదించామన్న దానికంటే ఎందరికి సాయం చేశామన్నదే ముఖ్యమన్నారు. రాబోయే కాలంలో పేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ సునీల్‌కుమార్ కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ నాయకులు, వృద్ధులు పాల్గొన్నారు.

పంపిణీ చేస్తున్న లాయర్ సునీల్ కుమార్

విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ

ప్రజాశక్తి - కొత్తపేట

నూతన సంవత్సర వేడుకలలో వచ్చిన పుస్తకాలు, పెన్నులను కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పలు పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేశారు. మండలంలోని వాడపాలెం హైస్కూల్ లో పుస్తకాలు, పెన్నులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు అభిమానంతో వచ్చే వారిని పూల దండలు, బుకేలు వంటివి వద్దని విద్యార్థులకు ఉపయోగకరమైన పుస్తకాలు, పెన్నులు వంటివి తీసుకురావాలని ముందుగా తెలియజేశామని అన్నారు .ఆ విధంగానే నియోజకవర్గ ప్రజలు, కూటమి పార్టీల కుటుంబ సభ్యులు, అధికారులు, ఉద్యోగులు, అభిమానులు పెన్నులు, పుస్తకాలు తీసుకొచ్చారని వాటినే విద్యార్థులకు ఉపయోగపడేలా స్కూళ్లకు అందించామన్నారు. వాడపాలెం హైస్కూల్, వానపల్లి హైస్కూల్, బిళ్లకుర్రు కొత్తపాలెం హైస్కూళ్లలో పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు. ఇలా విద్యార్థులకు ఉపయోగకరమైన పుస్తకాలు, పెన్నులు వంటివి తెచ్చిన వారికి సత్యానందరావు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్సమా బాబు, బండారు బుల్లితతా, సింగిరెడ్డి గోవిందా స్వామి, చిక్కట్ల అబ్బు, కడియం చిన్న, కోలా రాంబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ బండారు సత్యానందరావు

కార్టూ'నిజం'



కపిలేశ్వరపురంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మండపేట పివిఆర్.నారాయణరెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్ ప్రారంభించారు. డాక్టర్ ప్రసాద్, డాక్టర్ డేవిడ్‌రాజ్, డాక్టర్ నిఖిల్ 80 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న సర్పంచ్ శ్రీనివాస్

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర 33/11 కె.వి సబ్ స్టేషన్ పరిధిలోని కాలేరు ఫీడర్ 11కెవి లైన్లపై చెట్లు కొమ్మలు తొలగించేందుకు శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడుతుందని రామచంద్రపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రత్నాలరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో కపిలేశ్వరపురం, వెదురుమూడి, పడమరఖండ్రిక, నల్లూరు, కాలేరు, సుభద్రాపురం, అచ్యుతాపురం, వడ్లమూరు, నిడసనమెట్ట గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందన్నారు.

సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

విద్యార్థులు తమలో దాగివున్న సృజనాత్మకతను పెంపొందించుకుని ప్రతి విద్యార్థి శాస్త్ర వేత్త కావాలని ఎంఇఒ లక్ష్మీనారాయణ అభిలాషించారు. ఈదరాడ హైస్కూల్ నందు హెచ్ఎం జి. సాయిబాబు నోడల్ అధికారి ఆధ్వర్యంలో గురువారం మండల సాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల పరిధిలో 13 ప్రభుత్వ పాఠశాలలు, 9 ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తయారుచేసిన వివిధ నమూనా ప్రదర్శనలు ప్రదర్శించారు వ్యక్తిగత విభాగంలో వైఎస్‌పి.ముఖేష్ (ఈదరాడ), బి.పద్మావతి దీప్తి స్కూల్ (నగరం), సామూహిక ప్రదర్శన నందు లూటుకుర్రు హైస్కూలు, మామిడి కుదురు దీప్తి హైస్కూల్ నమూనాలు, ఉపాధ్యాయ విభాగములో మొగల్‌కుదురు హైస్కూల్ ప్రథమ స్థానం నందు నిలిచి జిల్లా సాయి పోటీల ప్రదర్శనలకు ఈ నమూనాలు ఎంపికకాబడ్డాయని ఎంఇఒ లు లక్ష్మీనారాయణ, వెంకన్నబాబులు తెలిపారు. వీరు తమ నమూనాలను ఈ నెల 4న పి.గన్నవరం హైస్కూల్ నందు నిర్వహించే జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు తమ నమూనాలను ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈదరాడ సర్పంచ్ చుట్టగుల్ల లక్ష్మీ రమేష్‌బాబు, కొమరాడ సర్పంచ్ వలవల సత్యవేణి సత్యమూర్తి, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసి సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన విజేతలకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న ఎంఇఒ

యాజమాన్య కమిటీలకు, హెచ్ఎంలకు శిక్షణ

ప్రజాశక్తి -మామిడికుదురు

మామిడికుదురు హై స్కూల్ నందు గురువారం మండల పరిధిలో ని 71 పాఠశాలల యాజమాన్య కమిటీలు, ప్రధానోపాధ్యాయులకు (142) మందికి ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు ఎంఇఒ లక్ష్మీనారాయణ తెలిపారు పాఠశాలల లో వారు చేయవలసిన మార్గదర్శకాలపై మండల రిసోర్స్ పర్సన్ కె కళ్యాణ్ బాబు, ఎంవిఆర్.నాయుడు, సిహెచ్.ఏడుకొండలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సమగ్ర శిక్ష సిఎంఒ బివివి.సుబ్రహ్మణ్యం, ఎంఇఒలు ఎస్‌విఎస్.లక్ష్మీ నారాయణ, ఎం.వెంకన్నబాబు, స్టేట్ రిసోర్స్ పర్సన్ జి.నాగ సత్య దేవి లు పాల్గొన్నారు

శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం

ప్రజాశక్తి - ఆలమూరు

శాంత్రి భద్రతల పరిరక్షణ లక్ష్యంగా మహిళా పోలీసులు పని చేయాలని ఎస్ఐ ఎం.అశోక్ అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో మండలంలోనున్న 24 గ్రామ సచివాలయాల పరిధిలోని మహిళ సంరక్షణ కార్యదర్శి (పోలీసు)లతో గురువారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో రాబోయే పండుగలు, పర్వదినాలు, జాతరలు, తీర్థ మహోత్సవాల్లో సాంప్రదాయంగా వస్తున్న క్రీడలను ప్రోత్సహిద్దామని, సాంప్రదాయేతర క్రీడలపై ఉక్కుపాదం మోపుదా మన్నారు. ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా, కొట్లాటలు, గొడవలు జరిగినా సత్వర సమాచారం అందించవలసిన బాధ్యత మహిళ పోలీసులదే నన్నారు. పండుగలు, పర్వదినాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునే విధంగా ప్రజా ప్రతినిధుల సహకారంతో పోలీసు శాఖ సహకరిస్తుందనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ప్రజలకు పోలీసులకు మధ్య వారధిలా పనిచేస్తూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పోలీసుశాఖ దృష్టికి తీసుకువస్తున్న మహిళ పోలీసులను అభినందించారు. అలాగే శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న ఎస్ఐ అశోక్ ను మహిళ పోలీసులు సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. అనం తరం గ్రామ సచివాలయాల వారీగా ఇటీవల నమోదైన కేసుల వివరాలు ఆయన అడిగి తెలుసుకున్నారు.

ఎస్ఐ అశోక్‌ను సత్కరిస్తున్న మహిళ పోలీసులు

నేరాలు ఘోరాలు

డివైడర్‌ను ఢీకొని ఇద్దరు మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

జాతీయ రహదారిపై డివైడర్‌ను ఢీ కొని ఇద్దరు యువకులకు మృతి చెందారు. రాజమహేంద్రవరం మోరంపూడికి చెందిన ఇద్దరు యువకులు లింగం నవీన్‌చంద్, లింగం సంతోష్‌కుమార్ జగ్గంపేట వైపు నుంచి రాజమహేంద్రవరం వైపు ద్విచక్ర వాహనంపై వెళుతున్నారు. బుధవారం అర్ధరాత్రి ఒంటి గంటన్నర ప్రాంతంలో మురారి గ్రామం వద్ద డివైడర్‌ను ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో లింగం నవీన్ చంద్(21) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో యువకుడు లింగం సంతోష్‌కుమార్(20) తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని వెంటనే రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ శివనాగు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యాపారి మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని జార్జిపేట కోనేరు సమీపంలో ఒక వ్యాపారి అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. కోరంగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని నీలపల్లి గ్రామానికి చెందిన కుడిపూడి మల్లికార్జునరావు (45), జార్జిపేట గ్రామానికి చెందిన కాకరపల్లి శ్రీనివాసు ఇద్దరు స్నేహితులు. ఇద్దరూ ఉమ్మడిగా వ్యాపారం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మల్లికార్జునరావు తన వ్యాపార భాగస్వామి శ్రీనివాస్ ఇంటి వద్ద మెడకు ఉరి వేసుకుని మృతి చెందాడు. సంఘటన స్థలానికి కోరంగి ఎస్ఐ పి. సత్యనారాయణ చేరుకుని మృతదేహాన్ని కిందకు దించి పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. అనుమానాస్పద మతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య దుర్గామణి, కుమారుడు సిద్ధార్థ, కుమార్తె బేబీశంకర అనిజ ఉన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట పట్టణంలోని ఎల్‌సి రైలుగేటు సమీపంలో గుర్తు తెలియని రైలు ఢీ కొని 50 ఏళ్ల వయస్సుగల వ్యక్తి మృతి చెందాడు. గురువారం స్థానిక రైల్వే పోలీసులు అందించిన వివరాల ప్రకారం ఎల్‌సి గేటు సమీపంలో రైలు ఢీ కొట్టగా వ్యక్తి మృతి చెందాడని, అతని వివరాలు తెలియరాలేదని తెలిపారు. మృతుని శరీరంపై నీలం గడుల లుంగీ, ఎరుపు నలుపు చిన్న గడులు కలిగిన కురచ చేతుల చొక్కా ఉన్నాయనఆనరు. ఆచూకీ తెలిస్తే సామర్లకోట రైల్వే పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు. దీనిపై కేసు నమోదు చేశామన్నారు.

బైకులు ఢీకొన్న ఘటనలో గాయాలు

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి జాతీయ రహదారిపై రెండు బైకులు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మగ్గురికి గాయాలయ్యాయి. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందన్నారు. రాజమహేంద్రవరం వైపు నుంచి జగ్గంపేట వైపు వెళ్తున్న బైక్ గ్రామంలో డివైడర్ దాటుతున్న మరో బైక్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గండేపల్లి మండలం నాయకంపల్లి గ్రామానికి చెందిన అనుశెట్టి కష్ణమూర్తి, దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామానికి చెందిన రాయుడు గోవింద్, ఆర్.చందులకు గాయాలయ్యాయి

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కోటనందూరు

గుర్తు తెలియని వ్యక్తి రైలు నుంచి జారిపడ్డి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. తుని రైల్వే ఎస్ఐ జి.శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు... తుని రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో తుని-గుల్లిపాడు మధ్య పాయకరావుపేట ఇందిరా కాలనీకి సమీపంలో రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించామన్నారు. తుని వైపు నుంచి నర్సీపట్నం వైపు వెళ్లున్న రైలు నుంచి జారిపడి మృతి చెందినట్టు అనుమానిస్తున్నామని తెలిపారు. మృతుని వయస్సు 21 ఏళ్లు ఉంటుందన్నారు. ఎరుపు రంగు చొక్కా, సిమెంట్ రంగు ఫ్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు. మృతదేహాన్ని తుని ఏరియా ఆసుపత్రికి తరలించామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

2వేల లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు గ్రామ శివారు సారా తయారీ కేంద్రంపై పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. 2వేల లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామని సిఐ సూర్యాఅప్పారావు తెలిపారు. పోలవరం కాలువ శివారులో ఉన్న సారా బట్టీపై సిబ్బందితో దాడులు నిర్వహించామన్నారు. త్వరలోనే నిందితులను పట్టుకొని రిమాండ్‌కు తరలిస్తామన్నారు. సారా తయారీ కేంద్రాలు, అమ్మకాలపై నిఘా ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మీకాంతం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాలువలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని వద్దిపర్రు వద్ద మధ్య డెల్టా ప్రధాన కాలువలో పడి ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం మల్లేశ్వరం గ్రామానికి చెందిన మేడిది శ్రీను. తన భార్యభర్తలు. జీవనోపాధి నిమిత్తం శ్రీను దుబాయ్, అతని భార్య రోజా సింగపూర్ వెళ్లారు. శ్రీను రెండు రోజుల క్రితం దుబాయ్ నుంచి వచ్చాడు. మండలంలోని వద్దిపర్రు గ్రామంలో వరసకు వదిన అయిన వీరవల్లి వెంకటలక్ష్మి వద్ద ఉంటున్న తన కుమారుడు, కుమార్తెను కలిసేందుకు గతేడాది డిసెంబర్ 31వచ్చాడు. అప్పటి నుంచి అక్కడే ఉంటున్నాడు. గురువారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో వద్దిపర్రు వద్ద మధ్య డెల్టా కాలువలో పడి చనిపోయాడు. శ్రీను సోదరుడు మేడిది వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎన్.రాము తెలిపారు.

లారీ బోల్తా : వ్యక్తికి గాయాలు

రాజమహేంద్రవరం : నగరంలో లాలాచెరువు సమీపంలో గురువారం రాత్రి గ్యాస్ లోడ్ లారీ డివైడర్ ఢీకొని పార్కు సమీపంలో బోల్తా పడింది. లారీ వెనుకగా వస్తున్న ఆటోనగరర్‌కు చెందిన పోలవరపు శివన్నారాయణపై పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ప్రయివేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. రోడ్డుపై లారీ బోల్తా పడటంతో ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు క్రేన్ సహాయంతో లారీని పక్కకు తొలగించారు

ఆకట్టుకున్న మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలు చోట్ల మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పలువురిని జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికచేసినట్లు అధికారులు తెలిపారు.

కె.గంగవరం: మండలంలోని ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్లో 10 ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. మండల అధ్యక్షులు పంపన నాగమణి దీనిని ప్రారంభించారు. వ్యక్తిగత భాగంలోనూ బృంద విభాగంలోనూ టీచర్ విభాగంలోనూ పోటీలు జరిగాయి. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శించిన అంశాలు అందర్నీ ఆకట్టుకుట్టుకునేల వున్నాయి. విజేతలకు బహుమతు అందజేశారు. జిల్లా స్థాయికి మొదటి రెండు స్థానాలు సాధించిన విద్యార్థులను ఎంపిక చేసినట్లు సైన్స్ కన్వీనర్ పి.వీర బ్రహ్మానందంవెల్లడించారు. గ్రామ సర్పంచ్ కోటివెంకటనరసాయమ్మ ,గ్రామ పెద్దలు నేమాని సత్తిబాబు అల్లూరి దొరబాబు, చిర్రా రాజకుమార్, పెంటపాడు శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎన్‌వి.రమణ, నరాల కష్ణకుమార్, దాసరి శ్రీనివాసు, ఎంఇఒలు అలీజింగి నాగరాజు, సిహెచ్ ఆంజనేయులు పాల్గొన్నారు. వ్యక్తిగత విభాగంలో జడ్‌పిహెచ్‌ఎస్ పామర్రు విద్యార్థులు తయారుచేసిన యాంటీ స్లీప్ అలారం మొదటి స్థానం లో నిలిచింది. దంగేరు విద్యార్థులు తయారుచేసిన జెసిబి రెండో స్థానంలోనూ, బందవి భాగంలో జడ్‌పిహెచ్‌ఎస్ గంగవరం వారు చేసిన నెత్తిమీద బరువులు పెట్టుకుని సులువుగా మోయగల సాధనము మొదటి స్థానంలోనూ, సుందరపల్లి విద్యార్థులు చేసిన ఆటోమెటిక్ ప్లాంట్ వాటర్ సిస్టం రెండు స్థానంలో నిలిచాయి. టీచర్ విభాగం లో సచివాల ఉపాధ్యాయులు తయారుచేసిన బహుళ సాధక పరిశుభ్రత వాహనం ఎంపికయింది. వీటిని జిల్లాస్థాయి ప్రదర్శన కు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఆత్రేయపురం: విద్యార్థులలో సృజనాత్మక నైపుణ్యాలను ప్రోత్సహిస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఎంపిడిఒ బికెఎస్ఎస్.వెంకట రామన్ అన్నారు. గురువారం. మండల కేంద్రం ఆత్రేయపురం మహాత్మా గాంధీ ఎయిడెడ్ పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారులు వరప్రసాద, పాచ్చా సాహెబ్ ఆధ్వర్యాన నిర్వహించిన మండల విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహాత్మా గాంధీ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ పిఎస్.రాజు మాట్లాడారు. మండలంలో వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలించి, విద్యార్థుల నైపుణ్యాలను ప్రశంసించారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కాబడిన ప్రాజెక్టులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉచ్చిలి మరియు వెలిచేరు, ఎం.జి. ఎయిడెడ్ పాఠశాల, ఉషా అకాడమీ ర్యాలీ, మహర్షి విద్యానికేతన్ ఆత్రేయపురం. మండల స్థాయిలో ఎంపిక చేయబడిన ఈ పాఠశాలల ప్రాజెక్టులు ఈ నెల 4న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పి.గన్నవరంలో జరుగు జిల్లా స్థాయి పోటీలకు పాల్గొంటారని ఎంపిడిఒ తెలిపారు కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మురళీకృష్ణ, ప్రిన్సిపల్ బి.వెంకటేశ్వరరావు, పీడీలు నాగబాబు, రవిరాజ, మండలంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరు: గురువారం ఆలమూరు డాక్టర్ బొబ్బా జయశ్రీ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మండల విద్యార్థుల చేత ఏర్పాటు చేయబడిన వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా విద్యాశాఖ అధికారి సలీం బాషా పరిశీలించారు. మానవ ప్రగతికి సైన్స్ ఎంతో దోహదం చేస్తుందని, అందరూ శాస్త్రీయ అంశాలపై అవగాహన పెంచుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఎంఒ పి.రాంబాబు, ఎంపిడిఒ ఎ.రాజు, ఎంఇఒలు భమిడిపాటి అప్పాజీ, సుబ్బరాజు, హెచ్ఎం వి.లక్ష్మణరావు, నోడల్ అధికారి జి. సీతారామ శర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంబాజీపేట: పుల్లేటికుర్రు హైస్కూల్ లో మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను గురువారం ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి లు ప్రారంభించారు. మండల విద్యాశాఖాధికారులు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్ ల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో 9 ప్రభుత్వ పాఠశాలలు, 6 ప్రయివేటు పాఠశాలలు తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రభుత్వ స్కూల్స్ నుంచి సిహెచ్. జె.ఎస్.దుర్గ, జి.అగ్రహారం, ఆర్.ఎస్.అన్నపూర్ణ గంగలకుర్రు, ఐ.నాగ చందు పుల్లేటికుర్రు హైస్కూల్ ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. ప్రయివేటు స్కూల్స్ నుంచి జి.అనన్య జోసఫ్ స్కూల్ , కె.ఎస్.ఎస్.వరుణ్ లక్ష్మీ భారతి స్కూల్, కె.వరుణ్ శేష శయిన సాయి స్కూల్ ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. ప్రభుత్వ టీచర్స్ విభాగంలో కె.జి.నరసింహారావు తొండవరం, జి.ఎస్.వి. రమణ పుల్లేటికుర్రు, బి.ఉమాదేవి ముక్కామల, ప్రయివేటు స్కూల్స్ టీచర్స్ నుండి జి.రమ్య జోసెఫ్ స్కూల్, కె.రవణమ్మ మీరియం స్కూల్, సిహెచ్.గీతాంజలి లక్ష్మీ భారతి స్కూల్‌ల ప్రాజెక్టులు ఎంపికైనాయి. ఈనెల 4ప పి.గన్నవరం హైస్కూల్లో నిర్వహించే జాతీయస్థాయి ప్రదర్శనకు ఎంపికైనారని ఎంఇఒలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లేటికుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు, హైస్కూల్ హెచ్ఎం కె.ఎస్. కనకదుర్గ, ఎస్ఎమ్‌సి చైర్మన్ ఎన్.రత్నమాల, హైస్కూల్ కమిటీ సభ్యులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరులో విజేతలకు బహుమతులు అందజేస్తున్న డిఇఒ సలీం బాషా

కె.గంగవరంలో సైన్స్ ఎగ్జిబిషన్ తిలకిస్తున్న అధికారులు

ఆత్రేయపురంలో ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ తదితరులు

పుల్లేటికుర్రులో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లా స్థాయికి ఎంపికైన విజేతలతో ఎంపిపి, జడ్‌పిటిసి సభ్యు లు

నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ప్రజాశక్తి - ఆలమూరు

నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపిడిఒ

అభివృద్ధిలో భాగంగా నిర్మాణాలలో నాణతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఎంపిడిఒ ఎ.రాజు అన్నారు. చింతలూరులో నూతనంగా రూ.10 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు, డ్రయినేజీ నిర్మాణాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పన వేగంగా సాగుతుందని, పల్లెలు అభివద్ధి పథంలో పయనిస్తున్నాయనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ తమ్మన కృష్ణవేణి, సర్పంచ్ మార్గని కరుణ ఏసు, గుత్తేదారు సత్యనారాయణ, టిడిపి నేత వైట్ల శేషుబాబు, నీటి సంఘం అధ్యక్షులు వైట్ల గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మురుగు బోదె ఆక్రమణపై రైతుల ఫిర్యాదు

ప్రజాశక్తి - ముమ్మడివరం

బోదెలో అక్రమ ప్రహరీ నిర్మాణం

రహదారి; పంట పొలాల మధ్య ఉన్న వరి పొలాలలోని ముంపు నీరు దిగేందుకు గతంలో ఉన్న మురుగునీటి బోదెను ఓ రైతు ఆక్రమించుకుని ప్రహరీ నిర్మిస్తున్నారని ఆ గ్రామానికి చెందిన కొంత మంది రైతులు కలెక్టర్, తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసారు. మండలంలోని అనాతవరం పంచాయతీ పరిధిలోని ఎదురు మూడి పుంత పక్కనే ఉన్న జాతీయ రహదారి 216 మధ్య ఉన్న వరి పొలాలలోని ముంపు నీరు దిగేందుకు, గతంలో నుంచి ఉన్న మురుగునీటి బోదెను ఇటీవల ఒక రైతు ఆక్రమించుకుని ప్రహరి నిర్మిస్తున్నారని సమీప గ్రామానికి చెందిన కొంతమంది రైతులు ఆరోపించారు. సుమారు 150 ఎకరాల్లోని పంట పొలాల్లోని ముంపు నీరు దిగేందుకు సుమారు 100 ఏళ్ల నుంచి కొనసాగుతూండగా 2016 లో జాతీయ రహదారి విస్తరణలో కొంత మేర హైవే అధికారులు తీసుకుని డ్రయినేజీ నిర్మించారన్నారు. ఆ తరువాత ఓ రైతు షాపులు నిర్మించి అద్దెకిచ్చాడని, తాజాగా ఓ కొబ్బరి తోటకు చెందిన రైతు మురుగు నీటిని పూర్తిగా ఆక్రమించి ప్రహరి నిర్మిస్తున్నాడన్నారు. దీనివల్ల 150 ఎకరాల్లోని ముంపు నీరు బయటకు వెళ్లే మార్గం మూసుకుపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆ గ్రామానికి చెందిన రైతులు వాసంశెట్టి పట్టాభి రామయ్య, పెయ్యల పరుశురాముడు, నూకల నాగ శ్రీహరి, కొప్పిశెట్టి రామకృష్ణ లతో పాటు పలువురు గత నెల 30న ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు అలాగే ముమ్మిడివరం తహశీల్దార్ ఎంవిఎస్.సుబ్బలక్ష్మికి ఫిర్యాదు చేశారు. దీనిపై తక్షణమే చర్యలు తిసుకోవాలని డిమాండ్ చేశారు.

వాకర్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్‌గా నాగేంద్ర

అమలాపురం: ఇంటర్నేషనల్ వాకర్స్ వైస్ ప్రెసిడెంట్‌గా గోకరకొండ నాగేంద్ర, 103 గవర్నర్ గా ఎన్నికైన సప్పా నాగేశ్వరావులను గురువారం అమలాపురం వాకర్స్ హెల్త్ క్లబ్, మహిళా వాకర్స్ క్లబ్ సంయుక్తంగా వారికి సన్మానం చేశారు. కార్యక్రమంలో వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు బోణం సత్యవరప్రసాద్, మహిళా వాకర్ సభ అధ్యక్షురాలు భమ్మిడిపాటి పద్మావతి, మాజీ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఎస్.శర్మ, ఏరియా వైస్ ప్రెసిడెంట్ తేతల సత్యనారాయణ రెడ్డి, పచ్చిగోళ్ళ రాజా, గుర్రం రామకృష్ణ, పట్నాల రమణ, నూకల సత్యనారాయణ, కుడిపూడి త్రినాథ్, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

దళిత యువకునిపై దాడి

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని తాళ్ల పొలం గ్రామంలో గురువారం సాయంత్రం తాటిపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు పండు రమేష్ వివాదాస్పదంగా ఉన్న పొలంలో పనిచేస్తుండగా అడ్డగించి కొందరు దాడి చేశారు. అనంతరం తన మోటార్ సైకిల్ ను దహనం చేశారు. ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా దాడిలో గాయపడినట్లు రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం చేరాడు. ఈ ఘటనపై ద్రాక్షారామం ఎస్ఐ లక్ష్మణ్ దర్యాప్తు చేస్తున్నామని విలేకరులకు తెలిపారు.

బాలల పరిరక్షణకు కృషి చేయాలి

పెద్దాపురం : బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసిడిఎస్ పీడీ కె.ప్రవీణ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ సిడిపిఒ జి.ఉష అధ్యక్షతన మండల స్థాయి కిశోర బాలికా వికాసంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రతి గ్రామస్థాయిలో 11 నుంచి 18 సంవత్సరాల మధ్య వయసుకులైన బాలలతో గ్రూపులు ఏర్పాటు చేసి వారికి బాలల చట్టాలు, బాలల పరిరక్షణ అంశాలు, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, ఆరోగ్య రక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు.

పురుగుల మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన కోడి నాగుల శ్రీనివాసు అప్పుల భారం భరించలేక మనస్థాపనకు గురై ఇటీవల పురుగులు మందు తాగిన విషయం పాఠకులకు విధితమే. సదరు శ్రీనివాస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో గురువారం మృతి చెందాడు. అతని భార్యకోడినాగుల దుర్గాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్ సి ముజువుద్దీన్ తెలిపారు.

ధాన్యం వ్యాపారి అరెస్టు

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని చంద్రవరం గ్రామానికి చెందిన గారపాటి సత్తిబాబు వద్ద కొవ్వూరు పట్టణానికి చెందిన దుద్దుపూడి సూరిబాబు ధాన్యం కొంటానని చెప్పి నాలుగు లోడుల ధాన్యం తీసుకెళ్లాడు. డబ్బులు ఇవ్వకుండా మోసగించి పరారైనట్టు సత్తిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కె.నరేంద్ర కేసు నమోదు చేశారు. సూరిబాబును అరెస్టు చేసి గురువారం నిడదవోలు కోర్టులో హాజరుపరచగా కోర్టు రిమాండ్ విధించినట్టు తెలిపారు. సూరిబాబుపై కొవ్వూరు రూరల్, కొవ్వూరు టౌన్, సీతానగరం, గోకవరం, జంగారెడ్డిగూడెం, ఐ.పోలవరం, పెదన, వీరఘట్టం తదితర పోలీస్ స్టేషన్లలోనే కాక ఒడిషాలో కూడా పలు మోసపూరిత నేరాలు చేసినట్టు తెలిపారు. ధాన్యం, మొక్కజొన్న, మైదా, నూకలు వంటివి ఎక్కువ రేటుకు కొంటానని నమ్మించి వారి వద్ద నుండి లోడులు తీసుకుని వెళ్లి అమ్ముకుని వారికి డబ్బులు ఇవ్వకుండా పరారవుతున్నట్టు తెలిపారు.

సత్యనారాయణ విగ్రహాన్ని ఆవిష్కరించిన శిల్పి రాజ్ కుమార్ వడయార్

జగ్గరాజుపేటలో తండ్రి జ్ఞాపకార్థం పార్కు ఏర్పాటు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

జగ్గరాజుపేటకు చెందిన మాదే సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారులు పార్కు ఏర్పాటు చేశారు. చల్లపల్లి పంచాయతీ జగ్గరాజుపేటకు చెందిన మాదే రమేష్ రెడ్డి లండన్ లోను, ఆయన సోదరుడు వెంకట నారాయణమూర్తి అమెరికాలోనూ సివిల్ ఇంజినీర్ లుగా పనిచేస్తున్నారు. వారి తండ్రి మాదే సత్యనారాయణ జ్ఞాపకార్థం జగ్గరాజుపేటలోని పాఠశాల విద్యార్థుల కోసం, గ్రామస్తుల కోసం పార్కును సుందరంగా తీర్చిదిద్ది ఏర్పాటు చేశారు. సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా గురువారం సత్యనారాయణ విగ్రహాన్ని పార్క్ లో జాతీయ శిల్పకారుడు కొత్తపేటకు చెందిన శిల్పి రాజ్ కుమార్ వడయార్ చే ఆవిష్కరించారు. పార్క్‌ను టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ ప్రారంభించి అంకితం చేశారు. సత్యనారాయణవర్ధంతి సందర్భంగా 600 మంది మహిళలకు చీరలు, 300 మందికి దుస్తులను అందజేసే భోజనాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్కును ఏర్పాటు చేసిన రమేష్ రెడ్డి, వెంకట నారాయణ మూర్తి సోదరులను వారి కుటుంబీకులను పలువురు అభినందించారు.కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకుడు ఇసుకపట్ల రఘుబాబు, మాజీ ఎంపిటిసి సభ్యుడు బూసి బుజ్జిదొర,కొల్లు శ్యాం సుందర్,సత్యనారాయణ కుటుంబీకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖాధికారి, ఎంఇఒలు

ఎస్ఎంసి చైర్మన్లు, హెచ్ఎంలకు శిక్షణ

ప్రజాశక్తి - పి.గన్నవరం

మండల స్థాయిలో ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి ఛైర్మన్లకు గురువారం ఒకరోజు శిక్షణా కార్యక్రమం ముంగండ హైస్కూల్‌లో నిర్వహించారు. 168 మందికి ఐదుగురు ఆర్‌పిలు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని డిఇఒ డాక్టర్ సలీం బాషా సందర్శించి ఉపాధ్యాయులను, ఎస్ఎంసి సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు పాఠశాల అభివద్ధికి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే విధంగా మీ పాఠశాల మీరే తీర్చిదిద్దుకోవాలన్నారు. కార్యక్రమం ఎంఇఒలు కోన హేలిన, ఎంఇ-2 చింతా వీరభద్రానందం ఆధ్వర్యంలో నిర్వహించారు.

భూములను స్వాధీనం చేసుకుని రైల్వే శాఖకు అప్పగించాలి

ప్రజాశక్తి - అమలాపురం

కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్ అలైన్మెంట్ ప్రతిపాదనల ప్రకారం ఇప్పటికే సేకరించిన భూములను స్వాధీనం చేసుకుని రైల్వే శాఖకు అప్పగించాలని రెవెన్యూ అధికారులనుకలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశించారు. గురువారం రెవెన్యూ అధికారులతో రైల్వే లైన్ అలైన్మెంట్ భూముల సేకరణ స్వా ధీనం, అవార్డులు పాసు, భూ నష్టపరిహారాలు చెల్లింపు తదితర పెండింగ్ అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు సేకరించిన భూములను వెంటనే స్వాధీన పరుచుకుని రైల్వే శాఖ అధికారులకు అప్పగించాలని ఆదేశించారు. పెండింగ్ సమస్యలను అధిగ మించే ప్రయత్నం తో పాటుగా త్వరితగతిన భూముల సేకరణకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా భూసేకరణ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, ఇన్‌ఛార్జి డిఆర్ఒ కె.మాధవి, ఆర్‌డిఒలు డి.అఖిల, పి.శ్రీకర్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్‌సి సిహెచ్ఎన్‌వి కృష్ణారెడ్డి, అయినవిల్లి తహశీల్దార్ నాగలక్ష్మి డిటి.ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పడిపోయినవి

విశాఖపట్నం రేసపువానిపాలెంలో అపార్ట్‌మెంట్‌లోని ప్లాటుకు సంబంధించి అల్లూరి వీర వెంకటపతి రాజు, S/o. వెంకట సుబ్బరాజు, సర్వే నెంబర్ 7, ప్లాట్ నెంబర్ 36బి, 51బి కు సంబంధించిన 1360/1996 నెంబరు గల డాక్యుమెంట్ పడిపోయినవి. ది. 26-12-2024వ తేదీన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలంలోని మా ఇంటి వద్ద నుండి జిరాక్స్ నిమిత్తం గేటు సెంటర్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. దొరికిన వారు ఈక్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

అల్లూరి వీర వెంకటపతిరాజు
S/o. వెంకట సుబ్బరాజు, మెయిన్‌రోడ్
కాట్రేనికోన గ్రామం మరియు మండలం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 8247550212

పేదలకు చీరల పంపిణీ

ప్రజాశక్తి - అల్లవరం

దేవగుప్తం గ్రామంలోని నల్ల గుంటలో నూతన సంవత్సరంసందర్భంగా దేవగుప్తం క్రీస్తు సంఘం వారి ఆధ్వర్యంలో బొమ్మి నరసింహమూర్తి మంగాయమ్మ ట్రస్ట్ ద్వారా సుమారు 120 మంది పేదలకు, వృద్ధులకు, వితంతువులకు, సంఘ సభ్యులకు ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ గురువారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎలియా రాజు, దేవగుప్తం సర్పంచ్ సాధనాల వెంకట్రావు, వైసిపి నాయకులు చింతా రామకృష్ణ, విప్పర్తి ప్రసాద్, విప్పర్తి విజయ్ అయితాబత్తుల నాని, సాధనాల నాగరాజు, ఆకుమర్తి ప్రసాద్, డానియేలు, ఆకుమర్తి సుదర్శం, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ

ప్రజాశక్తి - అల్లవరం

మాట్లాడుతున్న సిఐ

మండలంలోని ప్రతీ గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటుచేసి నిఘా పెంచడం ద్వారా నేరాలను అదుపు చేయవ చ్చునని అమలాపురం రూరల్ సిఐ ప్రశాంత్ కుమార్ అన్నారు. గురువారం ఎస్ఐ హరీష్ కుమార్ తో కలిసి స్టానికులుతో మాట్లాడారు.అల్లవరం సెంటర్ లో సిసి కెమెరాలు ఏర్పాటు పై స్థానికులు, వర్తక సంఘ సభ్యులతో చర్చించారు.

సచివాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి -అల్లవరం

బోడసకుర్రు గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి నాగేశ్వరావు అధ్యక్షతన బోడసకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మించిన గ్రామ సచివాలయం-2 భవనాన్ని అమలాపురం ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అల్లవరం మండలం టిడిపి అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు, అమలాపురం అమ్ముడ చైర్మన్ అల్లాడి స్వామి నాయుడు, మెట్ల రమణబాబు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, బిజెపి జిల్లా అధ్యక్షులుయళ్ల దొరబాబు, ఎంపిపి ఇళ్ల శేషారావు తదితరులు పాల్గొన్నారు.

సర్క్యులేషన్ ప్యాట్రన్‌పై వినతులు, అభ్యంతరాల స్వీకరణ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సర్క్యులేషన్ ప్యాట్రన్‌పై పుర ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలు స్వీకరిస్తున్నట్లు నగర పంచాయతి కమిషనర్ పి.రవివర్మ పేర్కొన్నారు. పోలమ్మ చెరువు సచివాలయం పరిధిలోని 17,18,19 వార్డుల్లోని కాంజెస్టేడ్ ఏరియాల పై గురువారం సర్క్యులేషన్ ప్యాట్రన్ విడుదల చేశారు. వీటి పై ఏమైనా సూచనలు, సలహాలు, అభ్యంతరాలు ఉంటే ఏడు రోజుల లోపల తెలపాలని కోరారు. వీటి వివరాలు పోలమ్మ చెరువు వార్డు సచివాలయం మరియు అగ్నిమాపాక కేంద్రాల వద్ద డీస్ ప్లే బోర్డులను పరిశీలించి, సూచనలు సలహాలు, అభ్యంతరాలు ఆన్‌లైన్ లోగాని స్వయంగా గాని తెలుప వచ్చున్నారు.

మహారాజశ్రీ కాకినాడ 3వ జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. 1023/2024 in O.S. 82/2007
Between:
1) పాలకుర్తి సుబ్బారావు (డైడ్)
2) పాలకుర్తి సీతా మహాలక్ష్మి
3) పాలకుర్తి సత్యనారాయణ ప్రసాద్ ...వాదులు
మరియు
వుమ్మెళ్ళ అన్నపూర్ణమ్మ వగైరా ...ప్రతివాదులు
29వ ప్ర రెస్పాండెంట్ ...ప్రతివాది
బొడ్డు విజయకుమార్, తండ్రి: శ్రీకృష్ణారావు, డోర్ నెం. 16-5-10, కొత్తూరు,
సామర్లకోట-533440, కాకినాడ జిల్లా

పై నెంబరు పిటీషన్‌లో (మిమ్ములను మీ అమ్మగారు సత్యవతి చనిపోయినందున వారసులుగా చేర్పించమని) మీకు శ్రీ కోర్టువారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనుక EVADE చేసినందున, నోటీసు పేపరు ప్రకటన ద్వారా ఇమ్మని శ్రీ కోర్టును వారు ఆర్డర్ చేసియున్నారు. వాయిదా **10-01-2025** సంవత్సరమునకు ఉన్నది. మీరు వాయిదా రోజు అనగా **10-01-2025** సం॥తేదీన ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా కోర్టుకు హాజరై ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల మనవి చేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)
ఉప్పులూరి రామారావు
కాకినాడ అడ్వకేట్, 63-3-4బి, ఉప్పులూరివారి వీధి
ది.31-12-24 కాకినాడ-3, సెల్: 99490 45514

CHANGE OF NAME

I, **NEELIMA MADHU**, W/o. **Srinivasa Rao Sirigudi**, R/o. D.No.70-3-72/1, Kothuru Street No.1, Ramanayyapeta, Kakinada (Urban), PO Engg. College, Kakinada District - 533 003, Andhra Pradesh has changed my Spouse Name from **SRINIVASA RAO SIRUGUDI** (old Name) to **SRINIVASA RAO SIRIGUDI** (new Name) for all future purposes.

IN THE COURT OF THE HON'BLE XXVII ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD
O.P.No. 603 OF 2024
Between:
N. Bhumamma and others ...Petitioners
AND
M. Rajesh & Others ...Respondents
To,
R-1: M. Rajesh, S/o. Srinivasa Rao, Aged: 26 years, Occ: Driver, R/o. H.No. 6-93, Madurapeta, Uppalaguptham, East Godavari District, Andhra Pradesh-533222.

NOTICE

Please take notice that the above Petitioners have filed the above O.P. for compensation against you and Respondent No. 2 & 3. Several times notices was issued to you through court and R.P. but you have failed to receive the same. The case is posted on the day of **24-01-2025** for your appearance, on that day you have to appear either personally or through your counsel at 10.30 a.m. otherwise the matter will be decided in your absence.

(BY THE ORDER OF THE COURT)
Sd/- **L.R.PRAKASH, C.D.ARUNA, H. SHARON,** Advocates,
H.No. 10-308/A/2, Vasanthapuri Colony, Malkajgiri, Hyderabad.
Cell: 9866611022

పబ్లిక్ నోటీసు
మహారాజశ్రీ పెద్దాపురం 7వ అధనపు జిల్లా ఫాస్ట్ ట్రాక్ జిల్లా జడ్జి వారి కోర్టులో
గార్డియన్ ఒ.పి.నెం.96/2024
బిట్వీన్:-
వల్లూరి కృష్ణ సాయి నిహాల్ మైనర్ అయినందున తల్లి గార్డియన్ వల్లూరి మంగలక్ష్మి ...పిటీషనర్
మరియు
నిల్ ...రెస్పాండెంట్లు

ఈ నెంబరు గ్రంథములో పిటీషనరు వల్లూరి మంగలక్ష్మి భర్త. (లేటు) సత్యనారాయణ, వ. 37 సం.లు, డోర్.నెం.9-35రు, ధ్వజస్తంభం వీధి, జి.మేడపాడు గ్రామం, సామర్లకోట మండలం అను వారు ఆమె కుమారుడు వల్లూరి కృష్ణ సాయి నిహాల్, తండ్రి. (లేటు) సత్యనారాయణ, వ. 15 సం.లు, 10వ తరగతి, డోర్.నెం.9-35రు, ధ్వజస్తంభం వీధి, జి.మేడపాడు గ్రామం, సామర్లకోట మండలం తరుపున పై కోర్టులో పై నెంబరు దాఖలా గార్డియన్ పిటీషన్ ను ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూమిలో సదరు మైనరు వల్లూరి కృష్ణ సాయి నిహాల్ తాలూకు 1/3వ వంతు వాటాను విక్రయించుటకు గాను శ్రీ కోర్టు వారి అనుమతి కోరుతూ పై నెంబరు పిటీషనును దాఖలు చేసినారు. సదరు గ్రంథము పై కోర్టు వారి ఎదుట **ది.20-01-2025**వ సం.రం తేదీకి వాయిదా అయి వున్నది.

కావున పై నెంబరు గ్రంథములో ఎవరికైనా ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు వారి ఎదుట **ది.20-01-2025**వ సం.రం తేదీన ఉదయం **10:30** గంటల లగాయితు హాజరై వారి ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల శ్రీ కోర్టు వారు తదుపరి ఉత్తర్వులు ఇప్పించుదురు.

షెడ్యూలు

తూర్పుగోదావరి జిల్లా, బిక్కవోలు సబ్ రిజిష్ట్రీలో చేరిన రంగంపేట మండలం, మర్రిపూడి గ్రామ పంచాయితీ, మర్రిపూడి గ్రామం తాలూకు జిరాయితీ మెరక భూమి రి.స.నెం. 45రులో య.2-00ట్లు భూమికి హద్దులు :
తూర్పు: వల్లూరి వెంకటేష్ గారి భూమి
దక్షిణం: రిమ్మలపూడి వెంకటేశ్వరరావు గారి భూమి
పడమర: రిమ్మలపూడి చినసత్తిరాజు గారి భూమి
ఉత్తరం: రిమ్మలపూడి సుబ్బయ్యమ్మ గారి భూమి
సదరు హద్దులు మధ్య య.2-00ట్లు భూమిన్ని అందలి మామూలు మార్గములు, నీటివనరులు, యీజిమెంటు హక్కులతో సహా,

సిహెచ్. కనకదుర్గారావు
సిహెచ్. చంద్రశేఖర్
పెద్దాపురం అడ్వకేట్స్,పెద్దాపురం
02-01-2025 కాకినాడ జిల్లా